

కలసికట్టుగా పనిచేయాలి

నాయుడుపేటటౌన్: రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలంటే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని, అందుకు పార్టీ శ్రేణులందరూ కలసికట్టుగా పనిచేయాలని వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి డీ బాలచంద్రారెడ్డి సూచించారు. నాయుడుపేట కేకే కళ్యాణ్ సదన్‌లో బుధవారం సూళ్లూరుపేట నియోజవర్గ పరిధిలోని వైఎస్సార్ సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సచివాలయల కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. జెసీఎస్ అర్బన్ కన్వీనర్ సీహెచ్ కుమార్, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం సోమశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కిషోర్ యాదవ్, మున్సిపల్ చైర్ పర్సన్ కే దీపిక, ఎంపీపీలు కే ధనలక్ష్మి, అనిల్‌కుమార్‌రెడ్డి, పీ శేఖర్‌రెడ్డి, రైతు విభాగా రాష్ట్ర కార్యదర్శి సీ మధుసూదన్‌రెడ్డి, ఈ రత్నశ్రీ తదితరులు పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

ఓజిలి: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ రజనీకాంత్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడారు. కురుగొండ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అధికారులు ప్రారంభిస్తారన్నారు. 6 కర్రబల్లవోలు, 10న ఆర్మేనిపాడు, 12 మాచవరం, 17 వెంకటరెడ్డిపాళెం, 19 చిలమానుచేను, 24 గ్రద్దగుంట, 26 ఇనుగుంట సచివాలయల్లో సురక్ష కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు.

నేటి నుంచి గూడూరు మున్సిపాలిటీలో..

గూడూరురూరల్ : మున్సిపాలిటీలోని 7 అర్బన్ హెల్త్ సెంటర్లలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఈ నెల 5 నుంచి 30వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. 5వ తేదీ ఉదయం జీఎస్ఆర్ మున్సిపల్ హైస్కూల్‌లో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం ప్రారంభమవుతుందన్నారు. 7వ తేదీ చిల్లకూరు, 10న తిప్పవరప్పాడు, 18న గూడూరు డీఆర్‌డబ్ల్యూ కళాశాల, 24న నెల్లటూరు, 27న చెన్నూరు, 30వ తేదీ చెన్నూరు సచివాలయం-3లో ఉచిత వైద్య శిబిరాలు జరుగుతాయని తెలిపారు.

కోలాహలంగా వసంతోత్సవం


గ్రామోత్సవంలో పాల్గొన్న భక్తులు

చిట్టమూరు: మండలంలోని మల్లాం గ్రామంలో ఉన్న శ్రీవల్లీ దేవసేన సమేత సుబ్రమణ్యేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం వసంతోత్సవం కోలాహలంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం స్వామి, అమ్మవార్ల కల్యాణం అనంతరం మరుసటి రోజు వసంతోత్సవం నిర్వహించడం సాంప్రదాయం. ఇందులో భాగంగా స్వామి,అమ్మవార్లకు విశేషాలంకరణ చేసి, రథంపై కొలువుదీర్చి, గ్రామోత్సవం నిర్వహించారు. గ్రామంలో చిన్నా, పెద్దా తేడా లేకుండా వసంతాలు పోసుకున్నారు. బాణసంచా, మంగళవాయిద్యాల నడుమ గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు. రాత్రి ధ్వజావరోహణం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలను ఆలయ ట్రస్టుబోర్డు చైర్మన్ సాయికుమార్‌రెడ్డి పర్యవేక్షించారు.

ప్రైవేట్‌కు దీటుగా ఏపీజీబీ సేవలు


లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఏపీజీబీ చైర్మన్ రాకేష్ కశ్యప్

గూడూరురూరల్ : ప్రైవేట్ బ్యాంకులకు దీటుగా ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు(ఏపీజీబీ) ఖాతాదారులకు సేవలందిస్తుందని ఆ బ్యాంకు చైర్మన్ రాకేష్ కశ్యప్ అన్నారు. గూడూరులోని డీఎస్ఆర్ కమ్యూనిటీ హాలులో బుధవారం నిర్వహించిన రుణ విస్తరణ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బ్యాంక్ చైర్మన్ రాకేష్ కశ్యప్, అధికారుల చేతుల మీదుగా లబ్దిదారులకు రూ.7.23 కోట్ల నగదు చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఆర్ఎం మోహన్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్, చీఫ్ మేనేజర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

కండలేరులో 11.734 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారంనాటికి 11.734 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్ రెగ్యులేటర్ నుంచి 50 క్యూసెక్కులు, లోలెవల్ స్లూయిస్‌కు 15 క్యూసెక్కుల వంతున విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

చిల్లకూరు: రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఫొటోగ్రాఫర్ కుటుంబానికి గూడూరుకు చెందిన ఫొటో ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఆర్థికసాయం అందజేశారు. బాలాయపల్లె మండలం జయంపు గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ శంకర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ క్రమంలో గూడూరులోని అసోసియేషన్ సభ్యులు అతని కుటుంబానికి ఆర్థిక సాయం అందించి, అండగా నిలవాలనుకున్నారు. దీంతో సభ్యులు జయంపులోని శంకర్ ఇంట్లో ఆయన కుటుంబ సభ్యులకు రూ.20 ఆర్థిక సాయం అందజేశారు. ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దయాకర్, కార్యదర్శి హరి, సంయుక్త కార్యదర్శి జాకీర్, కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష..పేదలకు రక్ష


చిల్లకూరు: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్


గూడూరురూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్: జగనన్న ఆరోగ్య సురక్ష..పేదలకు రక్ష అని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని కొమ్మనేటూరు సచివాలయం వద్ద బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించారు. ఈ శిబిరంలో సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్‌లు వెంకటమ్మ, వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ ఇంద్రాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాల్, వెంకట్రామయ్య, చెంచురామయ్య, ధనుంజయరెడ్డి, రమేష్, డేగపూడి కృష్ణారెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదల ముంగిటకే వైద్యం

కోట: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలతో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు అన్నారు. కోట మండలం గూడలిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. ఉపసర్పంచ్ విజయసారథిరెడ్డి, వీ షనీల్‌రెడ్డి, హనుమంతరెడ్డి, సీ నాగేశ్వరరావు, జెడ్పీటీసీ సభ్యుడు కోటయ్య, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

ప్రజారోగ్యానికి పెద్దపీట

వాకాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజారోగ్యానికి పెద్దపీట వేశారని ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు అన్నారు. బుధవారం ఆయన వాకాడు మండలం జమీన్ కొత్తపాళెంలో సర్పంచి డి పుల్లమ్మ అధ్యక్షతన నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కే దామోదర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, ఉప సర్పంచి కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సురక్ష.. ప్రజారోగ్యానికి శ్రీరామరక్ష

చిట్టమూరు: సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష ప్రజారోగ్యానికి శ్రీరామరక్ష అని ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. యాకసిరిలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొని, కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఎస్ శ్రీనివాసులు రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సీ వెంకటయ్య, వైస్ ఎంపీపీ బీవీ రమణయ్య, పార్టీ నాయకులు సీ బాబురెడ్డి, పీ రాజీవ్‌రామిరెడ్డి, కే రమేష్ రెడ్డి, సుధీర్ రెడ్డి, రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

పేదల కోసమే సురక్ష

కలువాయి: పేదల కోసమే సీఎం జగన్ మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని కలువాయి జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని దాచూరులో బుధవారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ డి.రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

సురక్ష ఓ వరం

సైదాపురం: జగనన్న ఆరోగ్య సురక్ష రోగుల పాలిట వరమని ఎంపీడీ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని కలిచేడులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వేను పరిశీలించారు. ఆయన వెంట వైద్యులు డాక్టర్ శ్రీధర్, ఏఓ పురుషోత్తం శివకుమార్ తదితరులున్నారు.

మద్దెలమడుగులో..

రాపూరు: మండలంలోని మద్దెలమడుగులో బుధవారం జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బీ పట్టాభిరామిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ, వైద్యులు సూర్యధర్మేంద్ర, మమత తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రతే లక్ష్యం

దక్కిలి: రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఆరోగ్య భద్రత కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు చేసిందని ఎంపీపీ జీ రాజశేఖర్ తెలిపారు. బుధవారం మండలంలోని డీ వడ్డిపల్లిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ ప్రసన్నకుమారి, సర్పంచ్ వీ చెంచమ్మ, వైద్యులు జేవీ సాయి స్పందన, చక్రవర్తి, మానస, గ్రీష్మి, కీర్తి పాల్గొన్నారు.

కోటపోలూరులో..

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని కోటపోలూరులో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 400 మందికి పైగా ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. సర్పంచ్ కే అరుణ తదితరులు పాల్గొన్నారు.

విశేష స్పందన

తడ: మండలంలోని గ్రద్దగుంటలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఎంపీడీఓ ఆమోసుబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వైద్యులు, ప్రజలకు పరీక్షలు చేసి, మందులు ఉచితంగా అందజేశారు.

కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు

నాయుడుపేట: రాష్ట్రంలో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందిస్తున్న ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి అన్నారు. మండలంలోని పూడేరులో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. తహసీల్దార్ రాజేంద్ర, ఎంపీడీఓ శివప్రసాద్, సర్పంచ్‌లు శాంతమ్మ, వీరశంకర్, డీఎల్‌డీఓ వెంకటశేషయ్య తదితరులు పాల్గొన్నారు.

పూలతోటలో..

దొరవారిసత్రం: పూలతోటలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో సుమారు 500 మందికి వైద్యులు వివిధ రకాల వైద్య పరీక్షలు చేశారు. వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, వైద్యాధికారి చైతన్య, డాక్టర్లు పళణిరాజ్, అరుణ్ పాల్గొన్నారు.


దక్కిలి: పరీక్షలు చేస్తున్న వైద్యులు


ఆయుష్మాన్, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న ఎంపీపీ ధనలక్ష్మి



















